విశాఖపట్టణం
శనివారం 26 సెప్టెంబర్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 225 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# వరద ఉగ్రరూపం..!



ఉప్పొంగిన వంశధార, నాగావళి

లంక గ్రామాలకు హెచ్చరికలు జారీ

ఉత్తరాంధ్రలో నదులకు వరదనీరు పోటు

2

# వాటర్ స్పోర్ట్స్ హబ్‌గా ఏపీ

ఇండోర్ క్రికెట్ ట్రైనింగ్ అకాడమీలు కావాలి

బీసీసీఐ సాంకేతిక, ఆర్థిక, మర్గదర్శకం ముఖ్యం

ఐసీసీ ప్రెసిడెంట్ జైషాతో మంత్రి లోకేశ్





(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రాష్ట్రాన్ని జాతీయ క్రీడా హబ్‌గా, వాటర్ స్పోర్ట్స్ గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ కీలక అడుగు వేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ జై షాతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి అంతర్జాతీయ క్రికెట్‌ను విజయవంతంగా నడుపుతున్నందుకు జై షాకు లోకేష్ అభినందనలు తెలిపారు. లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు కల్పించడం, ఐపీఎల్ మీడియా హక్కుల రికార్డు విక్రయం, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం, మహిళా క్రికెటర్లకు పురుషులతో సమాన వేతనం అందించడం వంటి నిర్ణయాల్లో జై షా సాధించిన విజయాలను ఈ సందర్భంగా లోకేష్ ప్రత్యేకంగా కొనియాడారు. ఆధునిక మౌలిక సదు-పాయాలు, క్రీడా సాంకేతికత, యువత నైపుణ్యాభివృద్ధిని అనుసంధానిస్తూ ఏపీని నేషనల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు సహకరించాలని జై షాను మంత్రి నారా లోకేష్ కోరారు. ముఖ్యంగా ఒలింపిక్ ఈవెంట్లైన సెయిలింగ్, రోయింగ్, విండ్‌సర్ఫింగ్, ఓపెన్ వాటర్ స్విమ్మింగ్, బీచ్ వాలీబాల్ వంటి వాటర్ స్పోర్ట్స్‌కు విశాఖపట్నాన్ని కో-హోస్ట్ నగరంగా మార్చేందుకు బిసిసిఐ, ఐసిసి మద్దతు ..మిగతా 2లో



## పింఛన్లు మధ్యాహ్నం నుంచి పంపిణీ

బ్యాంక్‌ల సమ్మెతో ప్రభుత్వం నిర్ణయం

ఈసారి కొత్త విధానంలో నగదు పంపిణీ

కొంతమేర బ్యాంక్ లో జమ.. మిగతా నగదు చేతికి

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

(అమరావతి - జయజయహే)

పింఛన్లపై రాష్ట్ర ప్రభుత్వం బిగ్ అప్డేట్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ నెలా ఒకటో తేదీన ఉదయం నుంచే పింఛన్లను లబ్దిదారులకు అందిస్తున్నాయి. అయితే ఈ సారి ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇచ్చే సామాజిక పింఛన్లను ఒకటో తేదీ మధ్యాహ్నం ఇవ్వనున్నారు. అక్టోబర్ నెలకు సంబంధించిన పింఛన్ ఒకటో తేదీ మధ్యాహ్నం నుంచి పంపిణీ చేయాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం నుంచి పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వరుసగా బ్యాంక్ సేవలకు అంతరాయం కలగనుంది. దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగుల సమ్మె ప్రభావంతో బ్యాంకుల్లో నగదు లావాదేవీలకు ..మిగతా 2లో

# ఇండియా కూటమిలోకి జగన్..!

అందుకే సీపీఐ నేతలతో భేటీ

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్

అధ్యక్షుడు కంటే ఎత్తు కుర్చీలో సార్

సజ్జలపై మరోసారి ఎటాక్

(హైదరాబాద్ - జయజయహే)

రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌తో సీపీఐ నేతల భేటీ అయ్యారు. ఈ ఘటనపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ నాయకత్వంలో నడిచే ఇండియా కూటమిలో కీలక పార్టీ అయిన సీపీఐ.. వైఎస్ జగన్‌తో సమావేశం అవడంపై విజయసాయి రెడ్డి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను సీపీఐ నేతలు కలిశారు. కరవు పరిస్థితులు, ఎస్ ఐ ఆర్ లో ఓట్ల తొలగింపు, ఇూజ అంశం సహా పలు ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం చేయాలని జగన్‌ను సీపీఐ నేతలు ఆహ్వానించారు. వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య తెలిపారు. ఈ భేటీపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వైసీపీ ..మిగతా 2లో





## 807 మద్యం దుకాణాలకు లాటరీ

5న లాటరీ ద్వారా కేటాయింపు పూర్తి

2,929 దుకాణాలకు రెన్యూవల్

అమల్లోకి కొత్త ఎక్సైజ్ పాలసీ

3



## అంబటిని వెంటాడుతున్న ఈడీ

విచారణకు రావాలని మళ్లీ నోటీసులు జారీ

లిక్కర్ స్కామ్ లో 28 హాజరుకావాలని హుకుం

(హైదరాబాద్ - జయజయహే)

వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మద్యం రవాణా కుంభకోణం కేసులో సెప్టెంబర్ 28వ తేదీన (సోమవారం) తమ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. వాస్తవానికి శుక్రవారం నాటి విచారణకు వైసీపీ నేత అంబటి రాంబాబు హాజరుకావాల్సి ఉండగా, అనారోగ్య కారణాల వల్ల రాలేనని అధికారులకు తెలిపారు. దాంతో విచారణకు వేరే తేదీని కేటాయించాలని ఆయన ..మిగతా 2లో

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ

37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

2, 619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం

మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ



(అమరావతి - జయజయహే)

ఖరీఫ్ 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణను నవంబర్ 1 నుంచి చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. ప్రస్తుత ఖరీఫ్‌లో దాదాపు 37లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడలోని ఆంత్రాక్స్ ఎక్స్ కన్వెన్షన్ హాల్‌లో ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సన్నద్ధతపై కార్యశాల జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్ : పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ ..మిగతా 2లో

## అక్టోబర్ 17న అన్నదాత సుఖీభవ

రెండో విడత జమకు ముహూర్తం ఫిక్స్

రైతుల ఖాతాల్లోకి రూ. 7 వేలు

2







## వైసీపీకి షాక్‌లే షాకులు!

హిందూపురంలో నవీన్ నిశ్చల్ గుడ్ బై

తునిలో యనమల కృష్ణుడు రాజీనామా

స్థానిక ఎన్నికల ముంగిట ఎదురుదెబ్బలు

2

For a pure tomorrow.. జయహో

# వాటర్ స్పోర్ట్స్ హబ్‌గా ఏపీ

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని టైర్-2, టైర్-3 నగరాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్ అంతటా ఇండోర్ క్రికెట్ శిక్షణా అకాడమీల నిర్మాణానికి బీసీసీఐ నుండి సాంకేతిక మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం అందించాలని కోరారు.రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ స్థాయిల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పలు లీగ్‌ల వివరాలను మంత్రి లోకేష్ వివరించారు. గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ స్ఫూర్తితో ఏపీలోని 175 నియోజకవర్గాల్లో 'అసెంబ్లీ ప్రీమియర్ లీగ్' నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మంగళగిరిలో 128 స్థానిక జట్లతో నిర్వహించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ విజయవంతమైందని గుర్తుచేశారు. మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు మిథాలీ రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మంగళగిరిలో 'ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నిర్వహించామన్నారు. భవిష్యత్తులో డబ్ల్యూపీఎల్ లీగ్‌లు, జాతీయ మహిళల శిక్షణ శిబిరాలు, దేశీయ టోర్నమెంట్లకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన గమ్యస్థానంగా మార్చాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో క్రీడా మౌలిక సదుపాయాలను ఆధునీకరిస్తూ, విద్యార్థినుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు విద్యాశాఖ ద్వారా ప్రవేశపెట్టిన 'షీ ప్లేస్' కార్యక్రమ విశేషాలను మంత్రి లోకేష్ పంచుకున్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నైపుణ్యాలు పెరుగుతాయని,




రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లేందుకు అవసరమైన అన్ని మౌలిక సదు-పాయాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జై షాకు నారా లోకేష్ వెల్లడించారు.



# వరద ఉగ్రరూపం..!

## ఉప్పొంగిన వంశధార, నాగావళి

## లంక గ్రామాలకు హెచ్చరికలు జారీ

## ఉత్తరాంధ్రలో నదులకు వరదనీరు పోటు

**(శ్రీకాకుళం - జయజయహే)**

రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు నమోదవడంతో ప్రధాన నదులైన వంశధార, నాగావళి ఉగ్రరూపం దాల్చుతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టులు వేగంగా నిండుతున్నాయి. ఈ నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామాల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. పరిస్థితి తీవ్రతపై అధికారులు స్పందిస్తూ.... "ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల వంశధార, నాగావళి నదుల్లో నీటిమట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఈ సమయంలో ఈతకు వెళ్లడం కానీ, చేపల వేటకు వెళ్లడం కానీ అత్యంత ప్రమాదకరం" అని హెచ్చరించారు.

**నదుల్లో పెరుగుతున్న వరద ప్రవాహం....**

శ్రీకాకుళం జిల్లా గుండా ప్రవహించే ఈ రెండు ప్రధాన నదుల వద్ద వరద పరిస్థితిని విపత్తుల నిర్వహణ సంస్థ నిరంతరం పర్యవేక్షిస్తోంది. నాగావళి నదిపై ఉన్న తోటపల్లి ప్రాజెక్ట్ వద్ద ప్రస్తుతం 24,639 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, అధికారులు 23,250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అటు నారాయణపురం ఆనకట్ట వద్ద వరద ఉధృతి ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అక్కడ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రెండూ 76,000 క్యూసెక్కులుగా నమోదయ్యాయి. మరోవైపు వంశధార నదిపై ఉన్న గొట్టా బారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గొట్టా బారేజ్ వద్ద ప్రస్తుతం 43,860 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, ఇన్ ఫ్లోకు అనుగుణంగా 46,197 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. ఉత్తరాంధ్రలో ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా విపత్తు సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. స్థానిక యంత్రాంగాన్ని, పోలీసులను, రెవెన్యూ శాఖలను అప్రమత్తం చేశామన్నారు. నదీ తీర ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇండియా కూటమిలోకి జగన్..!

మొదటి పేజీ తరువాయి...

రాజకీయ వ్యూహం, సీపీఐతో కలిసి ముందుకు వెళ్లే ప్రయత్నాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. ప్రధానంగా వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేస్తూ.. పార్టీ నిర్ణయాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశం పరిణామాల్ని వైసీపీలో జగన్ కంటే పై ఎత్తు కుర్చీలో కూర్చున్న వ్యక్తులు గుర్తించారా? దీని పరిణామాలు ఎంత దాకా ఉంటాయో ఆలోచించారా? అంటూ విజయసాయిరెడ్డి వ్యంగ్యంగా ప్రశ్నించారు.

**ఎత్తు కుర్చీలో సార్**

"ఇప్పుడు అసలు ప్రశ్న.. ఇది కేవలం ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటానికే పరిమితమవుతుందా? లేక ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందా? వైసీపీ, కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండి కూటమిలో ఉన్న సీపీఐతో కలిసి 'ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం' చేయటానికి నిర్ణయించుకున్నాయి అని ఈ రోజు ఓ పత్రికలో ప్రకటించారు. పార్టీ అధ్యక్షుడికన్నా ఎత్తు కుర్చీలో కూర్చున్న సార్, తన మాజీ పార్టీతో జరిపించిన ఈ ఒప్పందం వల్ల పర్యవసానం ఎలా ఉంటుంది అన్నది వైయస్సార్ కాంగ్రెస్ శ్రేణుల ఆలోచనకే వదిలేస్తున్నాను" అని విజయసాయి రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# పించన్లు మధ్యాహ్నం నుంచి పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

అంతరాయం కలగనుంది. ఈ కారణంతో పించన్ల పంపిణీలో సమస్యలు తలెత్తాయి.సచివాలయ ఉద్యోగులు బ్యాంక్‌కి వెళ్లి డబ్బులు విత్ డ్రా చేసి లబ్దిదారులకు అందించాల్సి ఉంటుంది. ఒకటో తేదీ పించన్ అందించాలంటే ముందు రోజే వెళ్లి విత్ డ్రా చేసుకుని పంపిణీకి సిద్దంగా ఉంచుతారు. 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బ్యాంక్ సేవలక అంతరాయం కలిగే అవకాశం ఉన్నందువల్ల అక్టోబర్ 1న ఉదయం అధికారులు బ్యాంకులు వెళ్లి విత్ డ్రా చేస్తారు. అనంతరం మధ్యాహ్నం నుంచి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయనున్నారు. పించన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సచివాలయ అధికారులను మంత్రి ఆదేశించారు. వచ్చే నెలలో 61.80 లక్షల మందికి పించన్లను అందించనుండగా.. ప్రభుత్వం ఇప్పటికే రూ.2,692 కోట్లు విడుదల చేసింది. అయితే అక్టోబర్ నుంచి పించన్ల పంపిణీలో కొత్త విధానం అమలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ వాటా నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ కానుంది. రాష్ట్ర ప్రభుత్వ వాటా చేతికి అందనుండగా.. కేంద్ర వాటా రూ.200 లేదా రూ.300 నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. ఈ విధానాన్ని ముందుగా విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేయనున్నారు. రాష్ట్రంలో 62 లక్షల మంది పించన్లు పొందుతుడగా.. వీరిలో 9.34 లాక్షల మంది ఎన్ఎస్ఏపీలో అనుసంధానమై ఉన్నారు. అయితే కొంతమంది లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లు యాక్టివ్‌లో లేకపోవడంతో పించన్లను అందుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనున్నారు. దీంతో పించన్లు పొందే లబ్దిదారులు తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ అనుసంధానం చేసి ఉండాలి. అలాగే ఎన్‌పీసీఐ మ్యాపింగ్ చేసి ఉండాలి.

# వైసీపీకి షాక్‌లే షాకులు!

## హిందూపురంలో నవీన్ నిశ్చల్ గుడ్ బై

## తునిలో యనమల కృష్ణుడు రాజీనామా

## స్థానిక ఎన్నికల ముంగిట ఎదురుదెబ్బలు

**(విజయవాడ - జయజయహే)**

శ్రీ సత్యసాయి జిల్లా రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగుతోంది. హిందూపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలక నేత, మాజీ ఇన్‌చార్జ్ నవీన్ నిశ్చల్ షాక్ ఇచ్చారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత కొద్దిరోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్న నవీన్ నిశ్చల్ తీసుకున్న ఈ హఠాత్ నిర్ణయంతో హిందూపురం వైసీపీ వర్గాల్లో తీవ్ర అలజడి మొదలైంది. ఆయన నిష్క్రమణతో రాబోయే రోజుల్లో హిందూపురంలో వైసీపీ మరింత బలహీనపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నవీన్ నిశ్చల్‌కు హిందూపురం నియోజకవర్గంలో సొంత బలగంతో పాటు మంచి ప్రజాదరణ ఉంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి, సినీ నటుడు నందమూరి బాలకృష్ణపై వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఈయన అత్యల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమించారు. అయితే, 2024 ఎన్నికలకు ముందు పార్టీ అధిష్ఠానం ఆయనను పక్కన పెట్టి దీపికకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడంతో తీవ్ర తీవ్ర మనస్తాపానికి గురైన నవీన్ నిశ్చల్ నాటి నుంచి పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. రాజీనామా అనంతరం నవీన్ నిశ్చల్ ఏ రాజకీయ పార్టీలో చేరబోతున్నారనే అంశంపై నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. త్వరలోనే తన అనుచరులు, మద్దతుదారులతో సమావేశమై భవిష్యత్ రాజకీయ ప్రణాళికను వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ పరిణామంతో హిందూపురం రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

**యనమల కృష్ణుడు గుడ్ బై**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో తీవ్ర రాజకీయ కలకలం రేగింది. సీనియర్ నాయకుడు, తుని ప్రాంతంలో బలమైన ప్రజాదరణ కలిగిన యనమల కృష్ణుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన ఈ అనూహ్య నిర్ణయం తీసుకోవడంతో తుని నియోజకవర్గంలో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో 40 ఏళ్లకు పైగా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగిన యనమల కృష్ణుడు, గతంలో సుదీర్ఘకాలం పాటు తుని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ టికెట్ లభిస్తుందని ఆశించినప్పటికీ, అధిష్టానం యనమల దివ్యకు అవకాశం ఇవ్వడంతో ఆయన అసంతృప్తితో ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఇప్పుడు వైసీపీలో సైతం కొనసాగలేక రాజీనామా చేయడం నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీని వీడిన అనంతరం యనమల కృష్ణుడు తన తదుపరి రాజకీయ భవిష్యత్తుపై తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. తన ముఖ్య అనుచరులు, మద్దతుదారులతో త్వరలోనే సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు. ఆయన మళ్లీ సొంత గూటికి చేరతారా లేదా స్వతంత్రంగా వ్యవహరిస్తారా అన్నదానిపై తుని నియోజకవర్గంలో సస్పెన్స్ నెలకుంది.

# అక్టోబర్ 17న అన్నదాత సుఖీభవ

## రెండో విడద జమకు ముహూర్తం ఫిక్స్

## రైతుల ఖాతాల్లోకి రూ. 7 వేలు

**(అమరావతి - జయజయహే)**



రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలపనుంది. త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధుల విడుదలకు సద్దమవుతోంది. ఈ పథకం ద్వారా కూటమి సర్కార్ ప్రతీ ఏడాది రూ.20 వేలు రైతులకు ఆర్థిక సాయం రూపంలో అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత నగదును జూన్ 20వ తేదీన రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయగా.. ఇప్పుడు రెండో విడత నగదు విడుదల చేసేందుకు రెడీ అయింది. ఈ మేరకు నగదు పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసింది. దసరా పండుగ కానుక అక్టోబర్ 17వ తేదీన నిధులు జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దసరా పండుగ వస్తుండటంతో రైతుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు పండక్కి ముందే జమ చేయాలని భావిస్తోంది. వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ నిధులను విడుదల చేయాలని భావించినప్పటికీ.. దసరాకు విడుదల చేస్తే మంచిదనే నిర్ణయానికి తాజాగా వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో కలిపి అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. పీఎం కిసాన్ స్కీమ్ కింద కేంద్రం ఏడాదికి రైతులకు రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వీటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు అందిస్తోంది. మొత్తం ఏపీలోని రైతులకు రూ.20 వేలు ప్రతీ ఏడాది అందుతున్నాయి. వీటిని మూడు విడతలుగా జమ చేస్తున్నారు. తొలి విడత పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కలిపి రూ.7 వేలు అందగా.. రెండో విడతలో రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. పీఎం కిసాన్ డబ్బులు రూ.2 వేలు విడిగా జమ కానుండగా.. అన్నదాత సుఖీభవ రూ.4 వేలు జమ అవుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ నిధులను జమ చేసే రోజే సీఎం చంద్రబాబు కూడా విడుదల చేస్తున్నారు. దీంతో రైతుల ఒకేరోజు రెండు పథకాల నగదు అందుకుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాయాన్ని రూ.20 వేలకు పెంచింది. ఈ సారి వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు తీవ్ర నష్టపోయారు. నీటి సరఫరా లేకపోవడం, వర్షాలు పడకపోవడంతో పంటలు వేయలేదు. దీంతో రైతులకు ఆదాయం లేకుండా పోతుంది. ఈ క్రమంలో రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి అందే సాయం రైతులకు ఆర్థిక అవసరాల కోసం ఉపయోగపడనుంది. దీంతో ఈ నగదు ఎప్పుడెప్పుడు పడుతుందా అని ఎదురుచూస్తున్నారు.

# అంబటిని వెంటాడుతున్న ఈడీ

మొదటి పేజీ తరువాయి...

కోరడంతో స్పందించిన ఈడీ అధికారులు, సోమవారానికి విచారణను వాయిదా వేస్తూ తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఇప్పటికే రెండుసార్లు ఈడీ సమన్లు జారీ చేసింది. వివిధ కారణాలతో ఆయన విచారణకు హాజరుకాలేదు. మొదట సెప్టెంబర్ 11న రావాలని ఈడీ నోటీసులు పంపగా, అవి తనకు అందలేదని పేర్కొన్నారు. లిఖితపూర్వకంగా నోటీసులు జారీ చేస్తే విచారణకు వస్తానని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఆ తర్వాత శుక్రవారం రావాలని ఆదేశించినా అనారోగ్యం కారణంగా మరోసారి విచారణకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అధికారులు సోమవారం (సెప్టెంబర్ 28న) తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అంబటి రాంబాబు నిబంధనలు ఉల్లంఘించి తన ముఖ్య అనుచరులైన మర్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తంలకు మద్యం రవాణా సబ్ కాంట్రాక్టు ఇప్పించారని, దీని ద్వారా భారీగా నిధులు కొల్లగొట్టారని ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో అంబటి రాంబాబును విచారిస్తే మరిన్ని విషయాలు బయటకొస్తాయని ఈడీ భావిస్తోంది.

# నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ

మొదటి పేజీ తరువాయి...

అధికారులు, సంయుక్త కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ నిర్వహించిన ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కార్యశాలకు మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్ మనాజిర్ జీలాని సమూన్, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ చైర్మన్ సుధీర్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పీ.వీ సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నుపూర్ అజయ్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం దాదాపు 24,000 మంది సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. సేకరణ ప్రక్రియ నిమిత్తం 6 కోట్ల 10 లక్షల గన్నీ బ్యాగుల సిద్ధం చేశామన్నారు. ధాన్యం రవాణా కోసం జీపీఎస్ అమర్చిన సుమారు 31 వేల వాహనాలను వినియోగించనున్నామన్నారు. " ధాన్యం కొనుగోలు సన్నద్ధతపైన పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొనడం జరిగింది. ధాన్యం సేకరణకు 24 వేల మంది సిబ్బందిని నియమించి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది. ఖరీఫ్ ధాన్యం సేకరణకు 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.ఈ ఏడాది రైతులకు రవాణా ఖర్చులు చెల్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం." అని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేరుగా రైతుల ఖాతాల్లోకి : దేశంలోనే తొలిసారిగా ధాన్యం కొనుగోలుతో పాటే నేరుగా రైతుల ఖాతాల్లోకి రవాణా ఛార్జీలను జమ చేసే సంస్కరణలను ఈ ఖరీఫ్‌లో అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు, అధికారులు పూర్తి సమన్వయంతో, జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. ఎల్-నినో ప్రభావం వల్ల గతంలో కోటి 60 లక్షల టన్నులుగా ఉన్న అంచనా కోటి 10 లక్షల టన్నులకు తగ్గిందని, ప్రస్తుత వర్షాల ఆధారంగా అవసరమైతే కేంద్రంతో మాట్లాడి ధాన్యం సేకరణ లక్ష్యంలో మార్పులు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల

# విజయానికి సమష్టిగా కృషి చేయాలి

## నక్కపల్లిలో కూటమి నాయకులతో హోంమంత్రి అనిత సమావేశం





**నక్కపల్లి, సెప్టెంబర్ 25:(జయ జయహే )**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని తన నివాసం వద్ద శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ఒక ఉమ్మడి కుటుంబమని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. గత పాలనను సాగనంపి సుపరిపాలనను తీసుకువచ్చామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు వందకు వంద శాతం విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మూడు పార్టీల నుంచి ఎవరికి అవకాశం లభించినా వారి విజయానికి మిగిలిన కూటమి శ్రేణులంతా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. యువత, మహిళలకు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక రకాల అక్రమ కేసులు పెట్టి కూటమి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి అభివృద్ధి ఎప్పుడూ జరగలేదని ఆమె పేర్కొన్నారు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎన్డీఏ కోఆర్డినేషన్ కమిటీని, గ్రామస్థాయిలో త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎక్కడా అవకతవకలకు, అక్రమాలకు తావులేకుండా నిజాయితీగా పనిచేయాలని స్పష్టం చేశారు. శాప్ కార్యాలయంపై వైసీపీ దాడి చేయడం దుర్మార్గమని అనిత వ్యాఖ్యానించారు. అనంతరం ఈ అంశంపై జగన్‌రెడ్డి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

# 807 మద్యం దుకాణాలకు లాటరీ

**5న లాటరీ ద్వారా కేటాయింపు పూర్తి**

**2,929 దుకాణాలకు రెన్యూవల్**

**అమల్లోకి కొత్త ఎక్సైజ్ పాలసీ**

**(అమరావతి - జయజయహే)**

కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి రానుంది. 2026-27 ఎక్సైజ్ పాలసీ అమలు కోసం ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈ పాలసీ ద్వారా 807 మద్యం దుకాణాల కేటాయింపునకు లాటరీ నిర్వహించనున్నారు. మొత్తం 3,736 మద్యం దుకాణాల్లో 2,929 దుకాణాల రెన్యూవల్ పూర్తయ్యాయి. 799 ఓపెన్ కేటగిరి, 8 రిజర్వ్‌డ్ కేటగిరీ దుకాణాలకు లాటరీ నిర్వహించనున్నారు. కాగా.. కొత్త మద్యం పాలసీ కోసం ఈనెల 24న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వచ్చే నెల అక్టోబర్ 1 వరకు దరఖాస్తులకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 5న లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు జరుగుతుంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానాల్లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రతి దరఖాస్తుకు రూ.3 లక్షల నాన్-రిఫండబుల్ ఫీజు వసూలు చేయనున్నారు. లైసెన్స్ గడువు ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. ఇక వైఎస్ఆర్ కడప జిల్లాలో అత్యధికంగా 60 దుకాణాలకు లాటరీ నిర్వహించనుండగా.. అనంతపురంలో 53, విశాఖలో 52, నెల్లూరులో 51 దుకాణాలకు లాటరీ నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చారు. కాగా.. 3,736 దుకాణాల్లో 3,396 షాపులను ఓపెన్ కేటగిరీకి కేటాయించగా, 340 షాపులను గీత కార్మికులకు రిజర్వ్ చేశారు.



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

## రాష్ట్ర సమాచార కమిషనర్ పి. ఎస్. నాయుడు





**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, జయ జయహే :**

మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని, చివరికి దేశ భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి. ఎస్. నాయుడు అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి. ఎస్. నాయుడు మాట్లాడుతూ, యువత దేశానికి అత్యంత విలువైన సంపద అని, వారి శక్తి, ప్రతిభ, ఆలోచనా విధానం దేశ ప్రగతికి ఉపయోగపడాలని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, సామాజిక గౌరవం వంటి అనేక అంశాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. "మాదకద్రవ్యాలకు 'నో' చెప్పడం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు అది కుటుంబాన్ని, సమాజాన్ని, భవిష్యత్ తరాలను రక్షించే బాధ్యత" అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూ-ర్వకంగా మెలిగి, వారి సమస్యలను తెలుసుకోవాలని, అవసరమైనప్పుడు కౌన్సెలింగ్ మరియు వైద్య సహాయం అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా యువత కూడా దేశ ప్రగతిలో తన వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు, అనంతరం పి.ఎస్. నాయుడుని ఘనంగా సన్మానించారు. ఫైఓగ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్జున్ ప్రేమ్ జీ, స్వప్న, స్పెషల్ మెజిస్ట్రేట్ పైల సన్నిబాబు, హిమా హ్యూమానిటేరియన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డీవీడీ దాసు, ప్రశాంత్ బెహరా కామేష్, ఆశ్రయ ఓం హెవే ఫ్రమ్ హౌస్ పౌడర్ స్నేహ, ఎన్. ఫరూక్, విశాఖపట్నం జిల్లా అదనపు ప్రభుత్వ న్యాయవాది కన్నూరు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోన్న సీఈసీ జ్ఞానేష్ కుమార్

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపడతామన్న బీఎస్‌డీపీ అధినేత చింతాడ సూర్యం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, జయ జయహే :**

ఎన్నికల కమిషన్ స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధం, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న శైలిపై భారత సమాజ్ డెవలప్ పార్టీ (బీఎస్‌డీపీ) జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషన్ ప్రతిష్టను, స్వయంప్రతిపత్తిని సీఈసీ తన ఏకపక్ష వైఖరితో దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ అనేది భాగస్వామ్య నిర్ణయాలతో పనిచేసే రాజ్యాంగబద్ధ వ్యవస్థ, కానీ కమిషన్‌లోని ఇతర సభ్యులకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా, వారి సంబంధం లేకుండా సీఈసీ జ్ఞానేష్ కుమార్ సొంతంగా సర్వేలు నిర్వహించడం, నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. సొంత కమిషన్ సభ్యులే ఈ వ్యవహారంపై విమర్శలు చేయాల్సి రావడం విచారకరమన్నారు. ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేత, కమిషన్ నిర్వహించిన సర్వే వివరాలను, నిర్ణయాలను ఇతర సభ్యుల దృష్టికి తీసుకురాకుండా నేరుగా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పెద్దలకు చేరవేయడం తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘన అని ధ్వజమెత్తారు. పారదర్శకత, విశ్వసనీయతపై దెబ్బ, ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాల్సిన చోట సీఈసీ అధికార పార్టీకి కొమ్ముకాసేలా వ్యవహరించడం వల్ల ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం సడలుతోందని స్పష్టం చేశారు. ప్రధాన డిమాండ్, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను కాపాడేందుకు సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఈ వివాదాస్పద సర్వేలు, ఏకపక్ష నిర్ణయాలపై తక్షణమే స్పందించి స్పష్టమైన వివరణ ఇవ్వాలని చింతాడ సూర్యం డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కమిషన్ సభ్యులందరినీ భాగస్వాములను చేస్తూ నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన హోం మంత్రి అనిత

**సెప్టెంబర్ 25:-(జయ జయహే) పాయకరావుపేట**

నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు హోం మంత్రి వంగలపూడి అనిత అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. 52మందికి గాను 29,17,219 రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బ్యాంకుల సమ్మెతో పెన్షన్లు 1న మధ్యాహ్నం నుంచీ పంపిణీ

### ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు

**పెందుర్తి, సెప్టెంబర్ 25, జయ జయహే**

ప్రభుత్వ బ్యాంకు లకు వరుసగా సెలవులు నేపథ్యంలో ఈ నెల పెన్షన్లు 1న మధ్యాహ్నం నుంచి పంపిణీ చేస్తారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1న ఉదయం బ్యాంకు ఖాతా నుండి విత్ డ్రా చేసి అదే రోజు మధ్యాహ్నం నుండి సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం పేద ప్రజల పక్ష పాతి అని , రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమం రెండు కూడా పరుగులు పెట్టిస్తున్నారని , ఇది పేద ప్రజల ప్రభుత్వం అని పించన్ దారులు అందరూ కూడా ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరారు.






# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ అధ్యక్షులు రవిరాజుకు జగన్ సూచన

**తాడేపల్లి, సెప్టెంబర్ 25, జయ జయహే**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ అధ్యక్షులు జీవీ రవిరాజు ఇటీవల కలిశారు. గ్రేటర్ విశాఖకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలతో జగన్ సమావేశమై పార్టీ పరిస్థితి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ--జోన్-1 అధ్యక్షుడు జి.వి. రవి రాజుతో పాటు ప్రచార కమిటీ సభ్యులు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్‌ను కలిశారు.

ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, అలాగే 2029లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రచార కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ సూచించినట్లు పార్టీ సమావేశంపై వచ్చిన నివేదికలు పేర్కొన్నాయి.

విశాఖలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా సమావేశంలో చర్చించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రచార కమిటీ తరఫున కార్యాచరణ రూపొందించనున్నట్లు జి.వి. రవి రాజు తెలిపారు.



## భీమవరంలో మహారాణి బ్రాస్ స్టూడియో ప్రారంభం

### ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**భీమవరం ;( జయ జయహే)**

అమ్మాయిల అందాన్ని పెంచే కొత్త కొత్త డిజైన్లలో మార్కెట్లోకి వస్తున్నాయని, పిల్లల నుంచి మహిళల వరకు అందరూ బ్రాస్ ఐటమ్స్ ను ఉపయోగిస్తున్నారని రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరీ దేవి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సతీమణి సత్యవాణి అన్నారు. భీమవరం వెంకయ్య నాయుడు వీధిలో మహారాణి బ్రాస్ స్టూడియోను శనివారం వారు ప్రారంభించారు. మొదటి కొనుగోలు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరీ దేవి చే చేయగా క్యాష్ కౌంటర్ ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సతీమణి సత్యవాణి లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మార్కెట్ లో సింపుల్ డిజైన్ల నుంచి మొదలయ్యి పార్టీ వేర్ వరకు ఎన్నో కొత్త కొత్త రకాల బ్రాస్ ఐటమ్స్ అందుబాటులో ఉంటే విధంగా మహారాణి బ్రాస్ స్టూడియోను ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ ఇటువంటి బ్రాస్ స్టూడియోను మన భీమవరం పట్టణంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు మహారాణి బ్రాస్ స్టూడియో నిర్వాహకురాలు బొండా ఝాన్సీ లక్ష్మి, చామర్తి స్వర్ణశ్రీ, సుధా తన్నయి, చామర్తి లలిత, నేరెళ్ళ సుస్మిత మాట్లాడుతూ ఎన్నో రకాల బ్రాస్ విగ్రహాలు, ఫ్యాన్సీ ఐటమ్స్ తక్కువ ధరలోనే మంచి మంచి డిజైన్లు అందుబాటులో లభిస్తాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వబిలిశెట్టి కనకరాజు, బొండా రాంబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, నడింపల్లి వెంకట రామరాజు, రాయప్రోలు భగవాన్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ,చెరుకువాడ రంగసాయి, పి రామకృష్ణంరాజు, బోసు రాజు, ఓలేటి శ్రీనివాస్, మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు, వాకర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న యూత్ హాస్టల్స్

### కంబాల కొండ ట్రెక్కింగ్

**విశాఖపట్నం (జయ జయహే)**

అక్టోబర్ 2 న గాంధీ జయంతిని పురస్కరించుకుని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వై హెచ్ ఎ ఐ) రాష్ట్ర శాఖ కంబాల కొండ ట్రెక్కింగ్నిర్వహిస్తున్నట్లు గౌరవ కార్యదర్శి కే వి ఈ ప్రసాద్ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ నగరం నడిబొడ్డున ఉన్న కంబాల కొండ అభయారణ్యంలో అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి నాడు ఈ ట్రెక్కింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రకృతి సోయగాల మధ్య సాగే ఈ ట్రెక్కింగ్ ఎంతో అనుభూతిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. బాలబాలికలు, యువతీ యువకులు, స్త్రీ పురుషులు ఇలా ఉత్సాహవంతులు ఎవరైనా పాల్గొన వచ్చునని తెలిపారు.వై హెచ్ ఎ ఐ విశాఖ నగర శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.మరిన్ని వివరాలకు హీరా సింగ్ 98668 08873, కంబేటి ప్రసాద్ 85550 07507, సీతారామ రెడ్డి 9949482818 ను సంప్రదించి ఈ నెల 30వ తేదీలోగా పేర్ల నమోదు చేసుకోవాలని కార్యదర్శి ప్రసాద్విజ్ఞప్తి చేశారు

# జీఎస్టీ సంస్కరణలతో పెరుగుతున్న కొనుగోళ్లు

**(సి.హెచ్. ప్రతాప్)**

దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించడం, పన్ను వ్యవస్థను సరళీకరించడం లక్ష్యంగా జీఎస్టీ మండలి 2025 సెప్టెంబర్లో కీలక రేటు మార్పులకు ఆమోదం తెలిపింది. ఈ మార్పుల్లో సేవలపై, అనేక వస్తువులపై కొత్త రేట్లు 2025 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, కొన్ని పొగాకు ఉత్పత్తులకు మాత్రం పాత రేట్లు కొనసాగించబడ్డాయి.

ఈ సవరణల్లో వినియోగదారులకు నేరుగా ఉపశమనం కలిగించే అంశాలు ఉన్నాయి. ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు, డిష్వాషర్లు, చిన్న కార్లు, 350 సీసీ వరకు మోటార్సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లపై రేటును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. సిమెంట్పై కూడా పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. కొన్ని ప్రాణరక్షక ఔషధాలకు పూర్తిగా మినహాయింపు కల్పించగా, మరికొన్ని మందులపై కూడా రేట్లు తగ్గించబడ్డాయి.

ఒక సంవత్సరం తర్వాత చూస్తే వినియోగంలో కొంత సానుకూల కదలిక కనిపిస్తోంది. 2026 ఏప్రిల్--జూన్ త్రైమాసికంలో ప్రయాణికుల వాహనాల తయారీదారుల నుంచి డీలర్లకు పంపకాలు 12.7 లక్షల యూనిట్లకు చేరి ఏడాది ప్రాతిపదికన 25.9 శాతం పెరిగాయి. ద్విచక్ర వాహనాల పంపకాలు 20.3 శాతం పెరిగి 56.3 లక్షల యూనిట్లకు చేరాయి. అయితే ఇవి నేరుగా వినియోగదారుల రిటైల్ కొనుగోళ్లు కాకుండా తయారీదారుల డిస్పాచ్లు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఆగస్టు 2026లో ప్రయాణికుల వాహనాల విక్రయాలు సుమారు 4.39 లక్షలకు చేరి 36.5 శాతం పెరిగాయి. అదే నెలలో యూపీఐ లావాదేవీలు 24.51 బిలియన్లకు, వాటి విలువ రూ.29.82 లక్షల కోట్లకు చేరాయి. విద్యుత్ వినియోగం కూడా ఏడాది ప్రాతిపదికన 12.9 శాతం పెరిగింది. ఇవి దేశీయ ఆర్థిక కార్యకలాపాలు చురుకుగా కొనసాగుతున్నాయనే సంకేతాలు.




జీఎస్టీ వసూళ్లలోనూ బలం కనిపించింది. 2026 ఆగస్టులో స్థూల జీఎస్టీ ఆదాయం 14.8 శాతం పెరిగి రూ.1,99,853 కోట్లకు చేరింది. ఇందులో దేశీయ వసూళ్లు 9.3 శాతం పెరగగా, దిగుమతులపై జీఎస్టీ 29 శాతం పెరిగింది. కాబట్టి మొత్తం వసూళ్ల పెరుగుదలను పూర్తిగా వినియోగం పెరుగుదలతోనే సమానంగా చూడటం సరైంది కాదు. దిగుమతులు, మెరుగైన పన్ను అనుసరణ, ధరల ప్రభావం కూడా పాత్ర పోషిస్తాయి.

టెలివిజన్ మార్కెట్లో కూడా పరిమాణం కంటే మెరుగైన ఉత్పత్తుల వైపు వినియోగదారులు మొగ్గుచూపుతున్నట్లు సంకేతాలు ఉన్నాయి. 2025 అక్టోబర్--డిసెంబర్లో స్మార్ట్ టీవీ పంపకాలు 10 శాతం పెరిగాయి. 2026 మార్చి త్రైమాసికానికి 55 అంగుళాలు, అంతకంటే పెద్ద టీవీలు మొత్తం పంపకాలలో దాదాపు మూడో వంతు వాటా సాధించాయి.

అయితే ఈ వృద్ధికి జీఎస్టీ తగ్గింపులే ఏకైక కారణం కాదు. వడ్డీ రేట్లు, రుణ లభ్యత, ఆదాయ స్థాయి, పండుగల డిమాండ్, ముడిసరుకు ధరలు కూడా వినియోగాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల జీఎస్టీ సంస్కరణల విజయాన్ని కేవలం పన్ను వసూళ్లతో కాకుండా ధరల తగ్గింపు వినియోగదారుడికి చేరిందా, చిన్న వ్యాపారాల అనుసరణ భారం తగ్గిందా, డిమాండ్ స్థిరంగా పెరిగిందా అనే ప్రమాణాలతో కొలవాలి.

సరళమైన పన్ను వ్యవస్థ, తక్కువ అనుసరణ భారం, వినియోగదారునికి నిజమైన ధరల ప్రయోజనం---ఈ మూడు కలిసినప్పుడే జీఎస్టీ సంస్కరణలు స్థిరమైన వినియోగ వృద్ధికి బలమైన పునాది అవుతాయి.

## డ్వాక్రా మహిళలకు శక్తి టీం అవగాహన...ఏఎస్సై గంగాధరరావు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ సారథ్యంలో, నిడదవోలు సీఐ తిలక్ పర్యవేక్షణలో నిడదవోలు సర్కిల్ శక్తి టీం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో సుమారు 40 మంది డ్వాక్రా మహిళలతో అవగాహన సమావేశం నిర్వహించారు. శక్తి టీం ఏఎస్సై జీఆర్కే గంగాధరరావు, డబ్ల్యూపీసీ ఎన్.శాంతి, మున్సిపల్ సిబ్బంది సీఎంఎం జ్యోతి, సీఓఎస్ సింధు, సుజాత తదితరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవడం, దాని ప్రయోజనాలు, యాప్లోని వివిధ ఐకాన్ల వినియోగం గురించి మహిళలకు వివరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానాలు, మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ చట్టాలు, వాటి ద్వారా లభించే రక్షణపై వివరించారు. అదేవిధంగా చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండటం, అపరిచిత వ్యక్తుల నుంచి ఆహార పదార్థాలు తీసుకోకపోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని శక్తి టీం సభ్యులు సూచించారు.




# మారుతున్న ఆర్థిక వ్యవస్థకు కొత్త కొలమానం

**(సి.హెచ్. ప్రతాప్)**

**దేశ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులను మరింత వాస్తవికంగా ప్రతిబింబించేలా భారత స్థూల దేశీయోత్పత్తి గణన విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ గణాంక కార్యాలయం కొత్త జీడీపీ శ్రేణిని 2022--23 ఆధార సంవత్సరంతో 2026 ఫిబ్రవరి 27న విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న 2011--12 ఆధార సంవత్సర శ్రేణికి ముగింపు పలికింది. ఇది భారత జాతీయ ఖాతాల గణాంకాల్లో ఎనిమిదో ఆధార సంవత్సరం సవరణ.**

ఈ మార్పులకు ప్రొఫెసర్ బి.ఎన్. గోల్దార్ అధ్యక్షతన ఏర్పాటైన జాతీయ ఖాతాల గణాంకాల సలహా సంఘం మార్గదర్శకత్వం అందించింది. కొత్త సమాచార వనరులు, గణన పద్ధతులు, స్థిర ధరల అంచనాలు, రాష్ట్ర స్థాయి ఖాతాలు వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు ఐదు ఉపసంఘాలను ఏర్పాటు చేశారు. 2022--23 ఆర్థిక సంవత్సరాన్ని సాధారణ ఆర్థిక పరిస్థితులు ఉన్న సంవత్సరంగా గుర్తించి కొత్త ఆధార సంవత్సరంగా ఎంపిక చేశారు. జీఎస్టీ అమలు ప్రారంభ దశ, కొవిడ్ ప్రభావం వంటి కారణాలతో అంతకుముందు సంవత్సరాలు తగినవిగా భావించలేదు.






కొత్త విధానంలో కేవలం ఆధార సంవత్సరమే మారలేదు. ఆర్థిక వ్యవస్థను కొలిచే సమాచార పరిధి కూడా విస్తరించింది. జీఎస్టీ గణాంకాలు, కార్పొరేట్ సంస్థల ఆర్థిక దాఖలాలు, పరిమిత బాధ్యత భాగస్వామ్య సంస్థల సమాచారం, వార్షిక సర్వేలు, ఇతర పరిపాలనా గణాంకాలను మరింత విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఒకే సంస్థ అనేక రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తే వాటిని విడివిడిగా గుర్తించి సంబంధిత రంగాలకు సరైన విలువను కేటాయించే ప్రయత్నం చేస్తున్నారు.

తయారీ రంగంలో మరో ముఖ్యమైన మార్పు డబుల్ డిఫ్లేషన్ విధానం. ఇందులో ఉత్పత్తి విలువను, ఉత్పత్తికి ఉపయోగించిన మధ్యవర్తి వస్తువులు--సేవల వ్యయాన్ని వేర్వేరుగా ధరల ప్రభావం నుంచి సవరించి వాస్తవ స్థూల విలువ వృద్ధిని అంచనా వేస్తారు. దీనివల్ల ధరల పెరుగుదల వల్ల కనిపించే కృత్రిమ వృద్ధిని తగ్గించి నిజమైన ఉత్పత్తి పెరుగుదలను మరింత స్పష్టంగా గుర్తించవచ్చు.

త్రైమాసిక జీడీపీ అంచనాల్లో కూడా మార్పులు చేశారు. అధిక సాంద్రతతో లభించే ఆర్థిక సూచికలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, వార్షిక గణాంకాలతో త్రైమాసిక అంచనాలను సమన్వయం చేసే పద్ధతులను మెరుగుపరిచారు. పాత సంవత్సరాల గణాంకాలను కొత్త విధానంతో పోల్చేందుకు అవసరమైన బ్యాక్ సిరీస్ను కూడా సిద్ధం చేస్తున్నారు.

జీడీపీ అనేది కేవలం ఒక సంఖ్య కాదు. పెట్టుబడులు, ఉపాధి, ప్రభుత్వ ఆదాయ--వ్యయ ప్రణాళికలు, రంగాల ప్రాధాన్యాన్ని నిర్ణయించే కీలక సూచిక. అందువల్ల గణన ఎంత ఆధునికమైనదో, అంతే పారదర్శకంగా ఉండాలి. మారుతున్న ఆర్థిక వ్యవస్థకు మారుతున్న కొలమానం అవసరం; ఖచ్చితమైన గణాంకాలే సరైన ఆర్థిక నిర్ణయాలకు అసలైన పునాది.

## భళారే 'శ్లోక' నాట్య ప్రదర్శనం

### నాట్య కోవిదుల సమక్షంలో యువనర్తకి రంగ ప్రదర్శన

**విశాఖపట్నం, సెప్టెంబరు 25, జయ జయహే :**



నాట్యం నవరసావిష్కారం చేసింది. రసహృదయాలను ఆనంద డోలికల్లో తేలియాడించింది. గీతం డీమ్డ్ టుబి యూనివర్సిటీలో బి.టెక్ (కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని) నాలుగో సంవత్సరం చదువుతున్న శ్లోక పాకట కూచిపూడి నాట్యరంగ ప్రవేశం కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. విభిన్న భారతీయ శాస్త్రీయనృత్య కోవిదులు దేశం నలుచెరగుల నుంచి కొలువుతీరిన ఆ నిండు సభలో శ్లోక చక్కటి అభినయం, చూడముచ్చటైన పాద ముద్రలు, కృతులకు అనుగుణమైన హావభావాలతో భళారే అనిపించుకున్నారు. మిశ్రచాపు తాళం మోహన కాంభోజిరాగంలో బాలాంత్రపు రజనీకాంతరావు విరచిత "వాణీపరాకు." అంశంతో శ్లోక తన నాట్య కచేరీకి శ్రీకారం చుట్టారు.ఆదితాళం గంభీర నాట రాగంలో రాంభట్ల నృసింహ శర్మ విరచిత గణేశ స్తోత్రం, తర్వాత మిశ్రచాపు తాళం , కల్యాణిరాగంలో రుక్మిణీ ప్రవేశ దరువులో కళాకారిణి కృతులకనుగుణమైన జతులు వయ్యారాలతో రసహృదయాలను శ్రుతి చేశారు. కచేరీకి నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ ప్రిన్స్పాల్ కేవీ లక్ష్మి నట్టువాంగ నిర్వహణ ఆయువుపట్టుగా నిలిచింది. మృదంగంపై ఎం. శ్రీనివాసరావు , వేణువుపై వి. మల్లేష్, వాయులీనంపై చంద్రమౌళి, ఘటం, మోర్సింగ్లపై ఎఎస్ కౌండిన్య, రిథమ్స్పై విక్కీ చక్కటి వాద్య సహకారమందించి కచేరీని ఆద్యంతం రక్తికట్టించారు. చెన్నైకి చెందిన నందగోపాల్ ఆహార్యం సమకూర్చారు. బెంగళూరుకు చెందిన వెలుతురు నిర్వహణ నిపుణుడు సాయం వెంకటేష్ తనదైన శైలితో ప్రదర్శనకు వనటనలద్దారు. డాక్టర్ పేరాల బాల మురళీ కృష్ణ వ్యాఖ్యానాలు సభికుల మనోఫలకాలపై మధుర సంతకం చేశాయి. ప్రఖ్యాత నాట్య విదుషీమణులు డాక్టర్ దర్శనా ఝవేరీ(మణిపురి-మహారాష్ట్ర), హరికథా విద్వాంసురాలు డాక్టర్ డి. ఉమా మహేశ్వరి, కర్ణాటకకు చెందిన భరత నాట్యనిపుణులు డాక్టర్ దొరై స్వామి, ఆంధ్రనాట్య నిపుణులు డాక్టర్ కళాకృష్ణ , కూచిపూడి నిపుణులు కళాకత్న హరిరామ మూర్తి, ఎనఎండీఏ చైర్మన్ రవిశంకర్ నారాయణ్ సూదగాని, కూచిపూడి నర్తకి గీతా నారాయణ్, ఆచార్య సుదీప్త, రైటర్స్ అకాడెమీ చైర్మన్ వివి రమణ మూర్తి, ప్రఖ్యాత నాట్యోత్సవ డైరెక్టర్లు సాయి వెంకటేష్, అనుపమా మోహన్, డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ సజని వల్లభనేని, డాక్టర్ కేశవరాజ బాలకృష్ణన్, జగబంధు జెనా, చిత్ర సుకుమారన్, భారతి ఎం. కన్నం వి రమణ్ రావు, బి. హేమలత తదితరులు ఈ రంగప్రవేశ ఉత్సవంలో పాల్గొన్నారు.



# కొయ్యూరులో నమామి భారతం

## వందేమాతరం సామూహిక గానం




**కొయ్యూరు : (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 26,**

విద్యాభారతి – అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నమామి భారతం – వందేమాతరం" సామూహిక గాన కార్యక్రమం కొయ్యూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల (బాయ్స్ – 1) లో శుక్రవారం ఉదయం 11 గంటలకు విజ్ఞాన భారతి బీవీకే ప్లే స్కూల్ కరస్పాండెంట్ మేడిబోయిన చక్రరావు (చిన్న) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా భారత్ మాత, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులంతా ఒకే గొంతుకతో వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతమాత గొప్పతనాన్ని, వందేమాతరం గీతం వెనుక ఉన్న చరిత్రను, స్వాతంత్ర్య ఉద్యమంలో దాని పాత్రను విద్యార్థులకు వివరించారు. దేశభక్తి, జాతీయ భావం చిన్నతనం నుండే పెంపొందించాలనే ఉద్దేశంతోనే విద్యాభారతి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.పాఠశాల కరస్పాండెంట్ మేడిబోయిన చక్రరావు (చిన్న) మాట్లాడుతూ – "అంత్యోదయం అంటే సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతిని సాధించడం. మనిషి అభివృద్ధి కేవలం ఆర్థికంగా కాదు.. శరీరం, మనసు, ఆత్మ సమగ్రంగా జరగాలి. రాజకీయాల అంతిమ లక్ష్యం అధికారం కాదు, సమాజంలోని ప్రతి వ్యక్తి సంక్షేమం. భారతీయ సంస్కృతిలో వ్యక్తి కాదు.. సమాజమే కేంద్ర బిందువు" అనే నినాదంతో పండిట్ దీన్ దయాళ్ ఉ పాధ్యాయ జీవించారని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుర్ల అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు అంబటి రాంబాబు, అప్పలకొండ, శివప్రసాద్, రాజకుమారి, వరలక్ష్మి, సుశీల, సావిత్రి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శ్రీనివాసరావు, విద్యాభారతి ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కూలిన పాఠశాల ప్రహరీ

**మాడుగుల సెప్టెంబర్ 25,జయ జయ హే**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మూలంగా మాడుగుల మండలం ఎల్ పొన్నవోలు పంచాయితీ నరసయ్యపేట గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. పది మీటర్ల పొడవు గల గోడ కూలిపోవడంతో పాఠశాల హెచ్ఎం ఇచ్చిన సమాచారం మేరకు ఎండిఓ కే అప్పారావు, జేడీపేట గుడివాడ పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రసాద్, కిరణ్, ఈ ఓ ఆర్ డి హుస్సేన్ తదితరులతో కలసి శుక్రవారం వెళ్లి పరిశీలించారు. ఈ గోడకు అనుకొని ఆరు చెట్లు ఉ ండడంతో వాటి వేళ్ళు మూలంగా ఈ గోడ కూలిపోయింది అని ఎండిఓ తెలిపారు. విషయాన్ని పాడేరు ఐటిడిఏ, అల్లూరు జిల్లా కలెక్టర్కు నివేదిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించినా ఆయన మంచినీటి ట్యాంకును పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసి శుద్ధి నీటిని విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. వాటర్ ట్యాంక్ వద్దకు వెళ్లి మెట్లు కూలిపోతున్న పరిస్థితులు ఉన్నాయని హెచ్ఎం చెప్పడంతో ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. అలాగే జలజీవన్ మిషన్ కొళాయి కనెక్షన్ ఇప్పించాలని, వీధి దీపాలు పనిచేయలేదు సరిచేయాలని, సోప్ పిట్ ఏర్పాటు చేయాలని కోరగా పంచాయతీ పరంగా చేయవలసిన పనులు చేపడతామని ఎండిఓ హామీ ఇచ్చారు.

## హిందుత్వమే ఈ దేశానికి అస్తిత్వం
## భారతీయతకు మూలం సనాతన ధర్మం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,**

**కోవెలకుంట్ల (జయ జయహే)**

భారతదేశం అంటే కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదు, ఒక చైతన్యం, ఒక సంస్కృతి, ఒక జీవన విధానం. ఆ జీవన విధానమే హిందుత్వం. హిందుత్వం ఏ మతానికి వ్యతిరేకం కాదు, అది సర్వ మతాలను, సర్వ జీవులను సమభావంతో చూసే విశాలమైన, సనాతనమైన జీవన మార్గమని, హిందుత్వం –ఈ దేశపు పండుగలు, సంప్రదాయాలు, కళలు, వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ, భారత, భాగవతాలు అన్నీ హిందుత్వంలో భాగమేనని, ఈ దేశ ఆత్మను, అస్తిత్వాన్ని కాపాడుతున్నది హిందుత్వమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కోవెలకుంట్ల మండలం, బిజినవేముల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటసుబ్బయ్య, టి. వెంకటసుబ్బయ్య, జానకమ్మ, సత్యవతమ్మ, పార్వతమ్మ, శిరీష, సుబ్బలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, రాధ, భారతీ, సుధామణి, మౌనిక, శ్రీనిత్య, వాణి,అనురాధతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం

**ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

**దేవరాపల్లిలో ఆయుర్వేద ఆసుపత్రి భవనం ప్రారంభం**

**దేవరాపల్లి, సెప్టెంబర్ 25, జయ జయహే**

పురాతన వైద్య విధానమైన ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో ఆయుష్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన ఆయుర్వేద ఆసుపత్రిభవనాన్ని ఎమ్మెల్యే బండారు శుక్రవారం ప్రారంభించారు. మండల ప్రజలుఅందుబాటులోకి వచ్చిన ఆయుర్వేద వైద్య సేవలనుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ప్రసాద్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బండారు రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు చిటిమిరెడ్డి నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు పూడి సత్యారావు, సీనియర్ టిడిపి నాయకులు కొమర బాబురావు, సోమిరెడ్డి గోవింద,ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చామంతుల వెంకన్న దొర రెడ్డి బలరాం, పోతల రాజనాయుడు, లెక్కల సత్యనారాయణ, సిఏ నాయుడు, గంధం జగన్ మాజీ సర్పంచులు ఆదిరెడ్డి వరలక్ష్మి, కర్రీ పుష్ప దేవుళ్ళు,గోరపల్లి భాస్కరరావు, బంధం అప్పలరాజు, దివి శంకర్రావు, గుల్లిపల్లి అర్జున రావు, మురళి, కడిమి నాగేశ్వరరావు, మొసలి పైడిరాజు, శెట్టి మంగరాజు, అల్లు అబద్ధం, అల్లు శ్రీనివాసరావు, మలిరెడ్డి రాజనాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉత్సవాలు

**అనకాపల్లి జయ జయహే**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాలు ప్రజాసేవ సందర్భంగా అంగన్వాడి ఉత్సవాలు నిర్వహిస్తునమని ఐ సి డి ఎస్ పి ఓ మంగతాయారు తెలిపారు. సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు దేశమంతాఈ ఉత్సవాలు జరుగుతున్నాయనీ అన్నారు. అందులో భాగంగా శుక్రవారం బుచ్చియ్యపేట మండలం వడ్డాది 1 ఐతం పూడి అంగన్వాడి కేంద్ర లో అంగన్వాడి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రీస్కూలు తల్లులు కిషోర్ బాలికలు ఏడు నుండి మూడు సంవత్సరాలు పిల్లల తల్లులు ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎన్జీవో కే ఎం ఎం అసోసియేషన్ డైరెక్టర్ ఎలిసెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మోడీ 25 సంవత్సరాలు ప్రజా సేవ పూర్తి చేసుకున్న సందర్భంగా అంగన్వాడి సేవలో పౌష్టికాహారం ఆరోగ్యం అందిస్తున్న సందర్భంగా ఈ అంగన్వాడి ఉత్సవాలు జరుగుతున్నాయని ఇలాగే దేశ ప్రజలకి మంచి ఆహారం భవిష్యత్తులో అందించాలని మోడీ నిత్య ఆరోగ్యం తో ఉండాలని మరో 25 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించాలని ఆయన అన్నారు ఇంకా ఆరోగ్య శాఖ నుండి స్థానిక ఆశ కార్యకర్త వరలక్ష్మి అంగన్వాడీ కార్యకర్త అమ్మాజీ పాల్గొన్నారు. మరియు అంగన్వాడి కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు






## పరిశ్రమల అనుమతుల్లో జాప్యానికి తావులేదు

**ఈజ్ ఆఫ్ డూయింగ్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి**

**డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచనలు**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, జయ జయహే**

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ అనుమతుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏ దశలోనూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ప్రోత్సాహం, పారిశ్రామికవేత్తల సమస్యలు, పెండింగ్ అనుమతులపై కలెక్టర్ సమీక్షించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని, ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన కంపెనీలు, ప్రాజెక్టుల అనుమతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పరిశ్రమలకు అందాల్సిన ఇన్సెంటివ్స్‌ను త్వరితగతిన శాంక్షన్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఈజీపీ ద్వారా వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి లభించేలా చర్యలు చేపట్టాలని, ఎసఐపీబీలో ఆమోదం పొందిన, ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీల ఏర్పాటు పురోగతిని సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి ముందు పలువురు కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమలకు సంబంధించిన వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ), ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. పీజీఆరఎస్ ద్వారా అందిన పారిశ్రామికవేత్తల వినతులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు, ఏపీఐఐసీ జోనల్ కమిషనర్ సింహాచలం, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, రైల్వే తదితర శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



## అనకాపల్లిలో జిల్లా కేంద్ర కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు

**అనకాపల్లి జయ జయహే**

జీవీఎంసీ నూతన కార్యాలయం తో పాటు పాత రిజిస్ట్రార్ కార్యాలయ స్థల పరిశీలన స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తో ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది ప్రత్యేక జిల్లా ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కేంద్రానికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు అన్ని అనకాపల్లిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రామకృష్ణ అధికారులకు సూచించడం అనకాపల్లి జీవీఎంసీ నూతన కార్యాలయ భవనం అలాగే పాత జిల్లా రిజిస్టర్ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని వారి పరిశీలన చేయడం జరిగింది జిల్లా కేంద్రంగా అనకాపల్లిలో పరిపాలన కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన వసతులు భవనాలు లభ్యతపై అధికారులు ప్రజా ప్రతినిధులతో చర్చించారు పాత జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో జి ప్లస్ త్రీ అంతస్తుల భవన నిర్మాణం కి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అదే విధంగా జీవీఎంసీ నూతన కార్యాలయం స్థలాన్ని కూడా పరిపాలన అవసరాలకు అనుగుణంగా రికార్డులు తయారు చేయాలని ఆమె సూచించడం జరిగింది జిల్లా కేంద్రానికి సంబంధించిన కార్యాలయాలు అనకాపల్లి అందుబాటులోకి వస్తే ప్రజలుకు పరిపాలన సేవలు మరింత సులభంగా వేగంగా అంది అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కొంతాల రామకృష్ణ పేర్కొన్న రు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు




## చెరువుల మారిన అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణం

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ బస్ స్టాండ్ ప్రాంగణం భారీ వర్షాలు కు పూర్తిగా జలమయిము అయ్యి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి గురి అయ్యారు ప్రయాణికులు ఆ నీటిలో దిగి బట్టలు తడుస్తూ బస్సు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడింది అని సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంట శ్రీరామ్ పేర్కొన్నారు ఈ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం చిన్నపాటి ఒక చెరువును తలపిస్తున్నదని ముఖ్యంగా మహిళలు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన డిపో యాజమాన్యంపై, ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి నీరు బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేసి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా రాష్ట్ర ప్రభుత్వంతో అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపట్టాలని లేదంటే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

For a pure tomorrow.. జయహే

# విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా మన్యం పోలీస్





### జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

### డ్రోన్ పర్యవేక్షణలో ముంపు ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న అధికారులు.. జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి

**పార్వతీపురం మన్యం జయజయహే**

అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అవాంచనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అనునిత్యం ప్రజలకు చేదోడు వాదోడుగా పనిచేస్తున్నట్లు ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాలు, వరదల వల్ల జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల్లో చీణ=ఖీ, రెవెన్యూ ,ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు,సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు చేపడుతున్నారు. ముంపు ప్రాంతాలను చేరుకోవడానికి వీలు కాని ప్రాంతాల్లో డ్రోన్స్ సహాయంతో అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు.ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రమాదకరమైన ప్రదేశాల వైపు వెళ్ళకుండా హెచ్చరిక బోర్డులు పెట్టి బందోబస్ట్ ఏర్పాటు చేసామన్నారు. క్షేత్ర స్థాయిలో పోలీస్ అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉంటూ వర్షాల,గాలుల కారణంగా రహదారిపై చెట్లు విరిగిపడిన చోట తక్షణమే స్పందించి ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా యుద్ధప్రాతిపదికన రోడ్డును క్లియర్ చేస్తున్నారని తెలిపారు.కల్వర్టులు,వాగులు పొంగి నీరు ప్రవహిస్తున్న రహదారుల వద్ద పోలీస్ అధికారులు తగిన బందోబస్తే ఏర్పాటు చేసి ప్రజలు దాటకుండా చూసుకుంటూ, వేరే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరిగేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.



## నిరాడంబరుడు దీన దయాల్

### వాడ వాడల జయంతి వేడుకలు

**మాడుగుల సెప్టెంబర్ 25 జయ జయహే**

జన సంఘ వ్యవస్థాపకుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ నిరాడంబరడని నిస్వార్ధ, నిజాయితీ గల వ్యక్తి అని బిజెపి అల్లూరు జిల్లా ఇన్చార్జి పుట్ట గంగయ్య చెప్పారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110 వ జయంతి వేడుకలు శుక్రవారం మాడుగుల మండలంలో గల ప్రతి బూత్ కేంద్రంలోనూ బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. దానిలో భాగంగా మాడుగుల బిజెపి కార్యాలయంలో కూడా జయంతి వేడుక నిర్వహించి దీన దయ్యాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1916లో జన్మించిన దీన్ దయల్ రెండేళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోగా మేనమామ వద్ద పెరిగారని అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత చదువులు అభ్యసిస్తూ ఎన్నో బంగారు పతకాలు అవార్డులు పొందరన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినప్పటికీ పార్టీలో విభేదాలు విభేదాలు మూలంగా ఆర్ఎస్ఎస్ సహకారంతో జన సంఘ పార్టీని స్థాపించి ఆయన మృతి చెందే వరకు పార్టీ ప్రధాన కార్యదర్శిగా విశేష కృషి చేశారని తెలిపారు. 1967లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా జన సంఘం ఎదిగిందని చెప్పారు.విదేశీ వస్తులను వ్యతిరేకించి స్వదేశీ తయారిని ప్రోత్సహించే వారన్నారు. భారతదేశం ఎప్పుడు కూడా విదేశాలపై ఆధార పడకూడదని ఆయన చెబుతుంటే వారన్నారు. అలాంటి వ్యక్తి అసలు ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మహిళా మోర్చా కన్వీనర్ మండల సంతోషి సుబ్బలక్ష్మి, స్థానిక నాయకులు అప్పారావు, ఎస్ వెంకటరాజు, పీకే నాయుడు, ఎం వాసు, ఎస్ మోహన్ రావు, బి బాబురావు, జీవి రమణ, కర్రీ మాధురి, బి అరుణ,కాశి తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలి

**విజయనగరం జయజయహే**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పైడితల్లి అమ్మవారి దర్శనం సాఫీగా జరిగేలా పండగకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ లో పైడితల్లి సిరిమానోత్సవం ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ భక్తులు ఎక్కడా ఇబ్బంది పడనివిధంగా దర్శనాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ విస్తరణ ఇటీవలే పూర్తి అయ్యిందని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తారని, అందుకు తగ్గట్టుగా నాణ్యతతో కూడిన ప్రసాదాన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఏర్పాట్లలో అమ్మవారి స్ఫూర్తి కనిపించాలని స్పష్టం చేశారు. లైవ్ స్క్రీనింగ్ కోసాం నాలుగు ఎల్ఇడి స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు పక్కాగా ఉండాలని చెప్పారు. భక్తులకు క్యూలైన్లలో నిరంతరం త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. అక్టోబరు 25,26 తేదీల్లో జరిగే విజయనగరం ఉత్సవాలకు గత ఏడాదిలాగే 11 వేదికలను ఖరారు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ భక్తుల రాకకు తగ్గట్టుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికోసం ఆరు జిల్లాలనుంచి పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లాకు రప్పిస్తామని తెలిపారు. పటిష్టంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రయివేటు హుండీలు ఎక్కడా ఏర్పాటు చేయకుండా చూడాలని సూచించారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డిఓ సుధాసాగర్, పైడితల్లి అమ్మవారి ఆలయ ఈఓ శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో చిట్టడవులు పెంచాలి

### రైతు నేస్తాలను కాపాడేందుకు చిట్టడవులు కావాలి .... ఔషధ గుణాలు కలిగిన మొక్కలు పెంచాలి: జెవి రత్నం

**విశాఖపట్నం (జయ జయహే)**

పల్లెల్లో రైతులకు, ఆయుర్వేద చికిత్స కోసం వినియోగం పాడె విధంగా చిట్టడవులు పెంచాలి అని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం కోరారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం లోని మద్దిలపాలెం లో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. అంతరించిపోతున్న రైతు నేస్తాలను కాపాడేందుకు చిట్టడవులు పెంచాలి అని కోరారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులకు ఉపకరించే పక్షులు బీ ఈటర్స్, కత్తెర పిట్టలు, పిచ్చుకలు, బంగారు పిచ్చుకలూ, నెమళ్ళు, గుడ్ల గూబలు, చెమర కాకులు, పూరేడు పిట్టలు, కొంగలు తదితరమైన పక్షులు జీవించడానికి అనువైన చిట్టడవులు కావాలని కోరారు. అలాగే తాబేళ్లు, ఉడుములు, కప్పలు తదితర జీవులు జీవించడానికి అనువుగా ఉండాలి అని వివరించారు. పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు పెంచడం ద్వారా పక్షులు సంఖ్య పెంచాలని





అన్నారు. అలాగే రైతులకు ఉపకరించే కలప, నార జాతి చెట్లు పెంచాలని, పశుపక్ష్యాదులకు ఆహారం ఇచ్చే చెట్లు పెంచాలని వివరించారు. బ్రతికి ఉంటే బలుసు ఆకు తినైనా బ్రతక వచ్చు అంటారు, అలాంటి బలుసు చెట్లు నేడు పల్లెల్లో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చిట్టడవి లో పశుపక్ష్యాదులకు కనీసం నాలుగు చోట్ల నీటి వసతి కల్పించాలని సూచించారు. అంతరించి పోతున్న అరుదైన రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు పెంచాలని కోరారు. దేవతా వృక్షాలు, నక్షత్రం, రాశి ఆధారంగా చెట్లు పెంచడం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం అన్నారు. పిడుగులను ఆకర్షించే తాటి చెట్లు పెంచడం ద్వారా ప్రాణ నష్టం లేకుండా చూసుకోవాలి అని కోరారు. తేనెటీగలు కోసం సంవత్సరం పొడవునా పూలు పూసే, అధికంగా తెనె ఉండే పూల మొక్కలు నాటి పెంచడం ద్వారా తేనెటీగలు సంఖ్య పెంచాలని కోరారు.అంతరించి పోతున్న అరుదైన జీవజాతులకు ఆశ్రయం కల్పించేందుకు అనువుగా చిట్టడవులు ఉండాలని పేర్కొన్నారు. అలాగే గండు తుమ్మెదల పునరుత్పత్తి కోసం ఎండిన చెట్లు, కొమ్మలు చిట్టడవి లోనే ఉంచాలని సూచించారు. చిట్టడవి లో కురిసిన వర్షం నీరు ఒక చుక్క కూడా బయటకు వెళ్ళకుండా భూమి లోనికి ఇంకేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



## వారంలోగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిలు చెల్లింపు

### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వెల్లడి

**దేవరాపల్లి, సెప్టెంబర్ 25, జయ జయహే**

గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతుల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తెలిపారు .10 వేల 512 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.28.43 కోట్లను వారంలోగా విడుదల కానున్నాయన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడారు. ఇటీవల ఏ.కోడూరులో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చోడవరం చక్కెర కర్మాగారం బకాయిల సమస్యను తాను, చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, బకాయిల విడుదలకు సబ్‌కమిటీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. త్వరలోనే నిధులు విడుదల కానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాడుగుల నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన 68 పాఠశాల భవనాలను తొలగించేందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతులు లభించాయని ఎమ్మెల్యే తెలిపారు. వాటిని తొలగించిన అనంతరం అదే స్థానాల్లో నూతన పాఠశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఇటీవల దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల పింఛన్లకు సంబంధించిన సదరం ధ్రువీకరణ పత్రాలపై విచారణ కొనసాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు బోగస్ ధ్రువపత్రాలు సృష్టించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అర్హతలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం పింఛన్లపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



## కార్మికుల పిల్లలకు సహాయం అందజేత

**చోడవరం, సెప్టెంబర్ 25, జయ జయహే**

చోడవరం సహాయ కార్మికధికారి పరిధిలో గల భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు వివాహానికి, ప్రసూతి సహాయం క్రింద, మనిషికి 20 వేలు చెప్పున 10 మందికి వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేసినట్టు చొడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వాటి పత్రాలను కార్మికుల కుటుంబాలకు అందజేశారు. జమ అయినవారిలో వెంకయ్యగారిపేటకు చెందిన నన్నుబెల్లి స్వాతి, యడ్లవీధికి చెందిన గవర ధరణి, అన్నవరం కి చెందిన పడాల భారతి, కోటపాడుకు చెందిన పి. వరలక్ష్మి, వీరన్నారాయణశీ కి చెందిన కే. రమ, మోనీ క, కండిపూడి గ్రామంనికి చెందిన హేమలత, రావికమతం చెందిన డి. లిఖిత చిన్నప్పన్న పాలెం చెందిన కటకం మొలిక, చింతలురుకు చెందిన దామరౌతు లక్ష్మి , తదితరులకు సంక్షేమ పథకాలు అందుకున్నారు. కావున ఈ అవకాశాన్ని భవన నిర్మాణ కార్మికులందరూ వినియోగించుకోవాలనీ సహాయ కార్మికధికారి తెలియజేసారు. ఈ ప్రయోజనాలు ఈ ఏడాది మార్చి నెల నుండి వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు, తాతారావు, గౌరునాయుడు, ఆకుల దేముడు పాల్గొన్నారు.



## పంట పొలాలు పరిశీలించిన ఏ ఓ

**మాడుగుల, సెప్టెంబర్ 25,జయ జయ హే**

గడిచిన 2 రోజులలో కురిసిన వర్షాలకు వరి పంట పొలాలలో నీరు చేరింది.అయితే ఆ నీరంతా దిగువ ప్రాంతానికి చేరడం వలన పంట ముంపు ప్రభావం తగ్గిందనీ ఏ ఓ అనసూయ చెప్పారు.ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని సత్యవరం, వొమ్మాలి, జమ్మదేవిపేట, కింతలి వల్లాపురం,పొంగలిపాక కే జే పురం పంట పొలాలను రైతులు,గ్రామపెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులతో ఆమె కలిసి పరిశీలించారు.

## అక్టోబర్ 1న పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి..

### ఎంపీడీఓ ప్రసాదరావు

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 26,**



కొయ్యూరు మండలంలో 7,337 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు రూ.3,07,95,000 మంజూరైనట్లు ఎంపీడీఓ జీడీవీ ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. పింఛన్ల పంపిణీకి సంబంధించిన నగదును అక్టోబర్ 1న ఉదయం బ్యాంకుల నుండి విత్ డ్రా చేసి, అదే రోజు మధ్యాహ్నం నుండి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన పింఛన్దారులు సకాలంలో పింఛన్ అందుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ యూత్ గణనాథుని శోభాయాత్ర





**ముంచంగిపుట్టు, జయ జయహే:**

మండల కేంద్రంలోని గిరిజన్ భవన్ వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని ప్రతిమకు 11 రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ముగింపు సందర్భంగా గణనాథుని శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దింసా నృత్యాలు, డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల నడుమ భారీగా సాగిన శోభాయాత్ర స్థానిక నాలుగు రోడ్ల కూడలి మీదుగా సుజనకోట మత్స్య గెడ్డ వరకు కొనసాగింది. అనంతరం మత్స్య గెడ్డ వద్ద గణనాథుని ప్రతిమను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గణనాథుని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యువతీ యువకులు ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొనడంతో ప్రధాన రహదారి సందడిగా మారింది. రూ. 55 వేలతో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న హనుమాన్ యూత్ మహిళలుగణనాథుని మండపంలో 11 రోజులపాటు పూజలందుకున్న లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. నిర్వహించిన వేలంలో హనుమాన్ యూత్‌కు చెందిన మహిళలు రూ. 55 వేలతో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. లడ్డు ప్రసాదం సొంతం చేసుకున్న మహిళలను నిర్వాహకులు సాలువాలతో సన్మానించారు, అలాగే గణనాథునికి లడ్డు ప్రసాదాన్ని అందించిన చిన్నాను యూత్ ప్రతినిధులు సాల్వాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ ప్రతినిధులు, యువతీ యువకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తొట్టంబేడును కరువు మండలంగా ప్రకటించాలి

**తొట్టంబేడు, సెప్టెంబర్ 25, జయ జయహే**

తొట్టంబేడు: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం తొట్టంబేడు మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం వద్ద సంఘం నాయకుడు రుద్రపాకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జె. తులసిరాజన్, మించల శివకుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని, జాబ్ కార్డులతో సంబంధం లేకుండా అర్హులైన వారికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత వలస వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలాలను పేదలకు ఇవ్వాలన్న హామీని అమలు చేయాలని కోరారు. ఎల్ఐసీ కాలనీ వాసులకు స్మశానవాటిక కోసం సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జ్ఞానప్రకాష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరశురామయ్య, మల్లేశ్వరమ్మ, వినాయక తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాదం నాణ్యతపై ప్రత్యేక దృష్టి

**శ్రీకాళహస్తి సెప్టెంబర్ 25, జయ జయహే**



శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు అందించే ప్రసాదం నాణ్యత, పరిశుభ్రత, రుచిలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని దేవస్థానం చైర్మన్ సాయి ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవస్థానంలోని ప్రసాదం పోటులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రసాదాల తయారీ విధానం, నాణ్యత, పరిశుభ్రత, భక్తులకు పంపిణీ చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రసాదాల తయారీలో నాణ్యమైన పదార్థాలను వినియోగిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో తయారీ జరిగేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భక్తులు స్వామివారి దర్శనంతో పాటు దేవస్థానం అందించే ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తారని, అందువల్ల ప్రసాదం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని చైర్మన్ స్పష్టం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి సౌకర్యం, సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తుల సేవే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.




## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**గుంటూరు సెప్టెంబర్ 25( జయ జయహే )**

గుంటూరు జిల్లాలోని పేరిచర్లలో ఇంటెల్ హైస్కూల్‌లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను మై భారత్ ఆధ్వర్యంలో, పేస్ సొసైటీ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటెల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ విజయరావు, పేస్ సొసైటీ కార్యదర్శి పి. రమేష్, హుస్సేన్, పీడీ, శ్రావంతి తదితరులు అతిథులుగా పాల్గొనగా, ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం, ఆయన సిద్ధాంతాలు, దేశానికి ఆయన అందించిన సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు యువత దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడంలో మై భారత్ వాలంటీర్లు, పేస్ సొసైటీ సభ్యులు, పాఠశాల యాజమాన్యం కీలక పాత్ర వహించారు

## ఈదురు గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ**

**విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి అభినందనలు**

**ముంచంగిపుట్టు, జయ జయహే:**



భారీ వర్షాలకు తోడు ఈదురుగాలులు వీయడంతో మండల కేంద్రం నుంచి జోలాపుట్టు వెళ్లే మార్గంలోని గుమాఘాట్ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున మాకవరం ఫీడర్‌కు చెందిన 11 కేవీ విద్యుత్ లైన్ స్తంభాలు మూడు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ వైర్లు తెగిపడటంతో మాకవరం, లక్ష్మీపురం, పనసపుట్టు, జోలాపుట్టు, దోడిపుట్టు తదితర పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా గంటల తరబడి శ్రమించి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించారు. వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేసి, తెగిపోయిన విద్యుత్ వైర్లను పునరుద్ధరించి యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. అనంతరం ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల మధ్య కూడా విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు శ్రమించిన విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ మరమ్మతు పనుల్లో విద్యుత్ శాఖ ఏఈ బి. సురేష్, ఎల్ఐ ఉమామహేశ్వరరావు, లైన్మెన్లు కె. మురళి, జె. సాగర్, సిహెచ్. బాలన్న, సిబ్బంది సత్తిబాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరాపల్లి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

**దేవరాపల్లి, సెప్టెంబర్ 25, జయ జయహే**

దేవరాపల్లి పిహెచ్సి ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అన్ని ప్రోగ్రాం మీద సిబ్బందితో రివ్యూ చేశారు. ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డి వనజ, సి హెచ్ ఓ ఆనంద్, హెచ్ వి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రాయల్ నేచురల్స్ లోగో ఆవిష్కరణ

**చోడవరం:(జయ జయహే)**

రాయల్ నేచురల్స్ నూతన లోగోను చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాల వివరాలను ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. సహజ పద్ధతుల్లో సాగు చేసిన సేంద్రియ పంటలను రైతుల నుంచి సేకరించి, నాణ్యమైన ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా ఉత్పత్తుల ప్యాకింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లో రాయల్ నేచురల్స్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రైతులకు మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో రాయల్ నేచురల్స్ ఎండీ కిట్టు, సిబ్బంది ప్రసన్న కుమార్, మాణిక్యం, ప్రకాశ్ పాల్గొన్నారు. అనంతరం రాయల్ నేచురల్స్ టీమ్ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును శాలువాతో సత్కరించారు .



## మోడల్ కాలనీలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు

**దేవరాపల్లి, సెప్టెంబర్ 25, జయ జయహే :**

మండల కేంద్రమైన దేవరాపల్లి లోని ఎరుకలపేటలో గణనాథుని ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అందులో భాగంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, మాజీ వార్డ్ మెంబర్ దీవి శంకర్రావు, ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం అధ్యక్షుడు గుల్లిపల్లి మురళి, సబ్బవరపు శంకర్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**ఏర్పేడు, సెప్టెంబర్ 25, జయ జయహే**



ఏర్పేడు మండలంలోని కిష్టంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువ సమాజ్ నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా సామగ్రి, పుస్తకాలను పంపిణీ చేశారు. సంస్థ సభ్యుడు కిరణ్ తన తాత ఆర్కురు శంకరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, యువ సమాజ్ నిర్మాణ్ కిష్టంపల్లి అధ్యక్షుడు కిరణ్, అరుణాచలం, సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగం పేరుతో మాయ..

## మత్తుమందుతో అత్యాచారం!.. వీడియోతో బ్లాక్‌మెయిల్..

## యాసిడ్ దాడి చేస్తానంటూ బెదిరింపు



(హెచ్. ప్రతాప్)

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు.. నమ్మిన మహిళకు మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంతటితో ఆగకుండా ఆ దారుణాన్ని చిత్రీకరించి, బయటకు చెబితే వీడియోను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడు. పోలీసులను ఆశ్రయిస్తే యాసిడ్ పోస్తానంటూ హెచ్చరించాడు. ఢిల్లీలో వెలుగుచూసిన ఈ ఘటన ఉద్యోగం కోసం ప్రయత్నించే మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

న్యూఢిల్లీ: తూర్పు ఢిల్లీలోని మండావళి ప్రాంతంలో ఈ ఘటనకు సంబంధించిన కేసు నమోదైంది. లక్ష్మీనగర్‌కు చెందిన 41 ఏళ్ల మహిళకు గణేశ్‌నగర్‌కు చెందిన నిందితుడితో సుమారు రెండేళ్లుగా పరిచయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని అతడు గతంలో హామీ ఇచ్చినట్లు బాధితురాలు పేర్కొంది.

ఈ ఏడాది మార్చి 4న ఉద్యోగం గురించి మాట్లాడేందుకు రావాలని పిలిచి, తనకు పానీయంలో మత్తు కలిగించే పదార్థం కలిపి ఇచ్చాడని ఆమె ఆరోపించింది. దాన్ని తాగిన తర్వాత తాను స్పృహ కోల్పోయానని, ఆ సమయంలో నిందితుడు అత్యాచారానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది. స్పృహలోకి వచ్చిన తర్వాత ఘటనను ప్రశ్నించగా, తన వద్ద ఉన్న వీడియోను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించినట్లు తెలిపింది.

అంతటితో ఆగకుండా తన బంగారు కంకణాలు, ఉంగరం, గొలుసును తీసుకున్నాడని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడని ఆమె ఆరోపించింది. తనకు పోలీసుల్లో పరిచయాలు ఉన్నాయని చెప్పడంతోపాటు యాసిడ్ పోస్తానంటూ బెదిరించినట్లు తెలిపింది.

భయంతో బాధితురాలు కొన్ని నెలలపాటు మౌనం వహించినప్పటికీ, వేధింపులు కొనసాగడంతో చివరకు పోలీసులను ఆశ్రయించింది. సెప్టెంబరు 22న మండావళి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పోలీసులు తెలిపారు. బాధితురాలికి కౌన్సెలింగ్ అందించినట్లు వెల్లడించారు.

పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలు, వీడియోలు, నిందితుడి ఫోన్ తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉంది. ఉద్యోగం ఇప్పిస్తాననే హామీతో మహిళను మభ్యపెట్టి, అనంతరం బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

(మీడియ వార్తల ఆధారంగా)




## తుపాను బాధితులకు
## నిత్యావసర సరుకులు పంపిణి

పాడేరు (జయ జయహే)

తుపాను బీభత్సం తో వరుసగా మూడు రోజులుగా బారిగా కురుస్తున్న వర్షాలు కారణంగా పలు చోట్ల వంతెనలు కొట్టుకొని పోయాయి, రోడ్లు జలమయం కాగా పంట పొలాలు నీట మునిగినా సందర్భలు ఉండగా ప్రధానంగా పలు చోట్ల పేద ప్రజల ఇండ్లు నేలమట్టం అయింది. పాడేరు మండలం పరిధిలో గుత్తులపుట్టు పంచాయతీ చీడిమెట్ట, ఇరాడపల్లి పంచాయతీ ఇరాడపల్లి గ్రామల్లో పలువురికి చెందిన ఇళ్లు నేలమట్టం అయిందనీ తేలుకొన్న లితెదేపా యువ నేత రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ స్పందిస్తూ ఆయా గ్రామాలకు చేరుకొని బురిడీ జాని, తమర్భ మలం నాయుడు లకు అండగా నిలబడి బియ్యం, కాయగూరలు, కందిపప్పు, మంచినూనే వంటి నిత్యావసర సరుకులు అందజేసి మనత్వం చాటుకొన్నారు. దాంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా జిల్లా అధికార్లు ,ప్రభుత్వం దృష్టికి తీసుకొని న్యాయం జరిగేట్లు చూస్తానని బరోసా చేయూత ఇచ్చారు. యువ నేత తో పాటు తెదేపా సీనియర్ నాయకులు కించెయి బాలయ్య దొర, క్లస్టర్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతేలి వెంకట ప్రసాద్, జగందొర చంటిబాబు, దూసురు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌కు
## రాపిడో ఫుడ్ డెలివరీ

### స్విగ్గీ, జొమాటోకు పోటీగా 'ఓన్లీ'

### హైదరాబాద్‌లో 'ఓన్లీ' ఫుడ్ డెలివరీని ప్రారంభించిన రాపిడో

### జీరో కమిషన్ మోడల్‌తో రెస్టారెంట్లకు పూర్తి ప్రయోజనం

### కస్టమర్లకు ప్లాట్‌ఫామ్, సర్జ్ ఛార్జీల నుంచి మినహాయింపు

### బెంగళూరులో విజయవంతం కావడంతో హైదరాబాద్‌లో విస్తరణ

జయ జయహే

ప్రముఖ బైక్-ట్యాక్సీ సేవల సంస్థ రాపిడో, ఫుడ్ డెలివరీ రంగంలోకి తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది. స్విగ్గీ, జొమాటో వంటి దిగ్గజ సంస్థలకు గట్టి పోటీనిచ్చే లక్ష్యంతో 'ఓన్లీ' (రాఌఅశ్రీఎ) పేరుతో హైదరాబాద్‌లో ఆహార పంపిణీ సేవలను ప్రారంభించింది. ఇప్పటివరకు బెంగళూరుకు పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు నగరవాసులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. వినియోగదారులు రాపిడో యాప్ ద్వారా లేదా ప్రత్యేకంగా రూపొందించిన 'ఓన్లీ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు.

'ఓన్లీ' అనుసరిస్తున్న వ్యాపార నమూనా ప్రస్తుత మార్కెట్‌లో ఉన్న ఇతర ఫుడ్ డెలివరీ యాప్‌లతో పోలిస్తే భిన్నంగా ఉంది. స్విగ్గీ, జొమాటోల మాదిరిగా ప్రతి ఆర్డర్‌పై రెస్టారెంట్ల నుంచి కమిషన్ వసూలు చేయకుండా, 'ఓన్లీ' పూర్తిస్థాయిలో జీరో-కమిషన్ విధానాన్ని అమలు చేస్తోంది. దీనికి బదులుగా భాగస్వామ్య రెస్టారెంట్ల నుంచి కేవలం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుమును మాత్రమే వసూలు చేస్తుంది. దీనివల్ల ఆర్డర్ ద్వారా లభించే పూర్తి ఆదాయాన్ని రెస్టారెంట్లే ఉంచుకోవచ్చు. మరోవైపు కస్టమర్లకు కూడా మెనూ ధర, డెలివరీ ఛార్జీలు మినహా ప్యాకేజింగ్ ఫీజులు, ప్లాట్‌ఫామ్ ఫీజులు, సర్జ్ ఛార్జీలు వంటి అదనపు ఆర్థిక భారం ఉండదని కంపెనీ స్పష్టం చేసింది. ఈ పంపిణీ సేవల కోసం రాపిడో తన ప్రస్తుత 'కెప్టెన్' (రైడర్) నెట్‌వర్క్‌నే వినియోగించుకోనుంది. బెంగళూరులో ఇప్పటికే ఈ సేవలు విశేష ఆదరణ పొందాయి. ఇప్పటివరకు 22,000 రెస్టారెంట్లతో భాగస్వామ్యం కుదుర్చుకుని, 42 లక్షల ఆర్డర్లను పూర్తి చేసినట్లు 'ఓన్లీ' తెలిపింది.

## శ్రీకాళహస్తిలో వైభవంగా 72వ
# సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

### విజేతలకు రూ.లక్ష నగదు బహుమతి

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25, జయ జయహే

శ్రీకాళహస్తిలోని ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, మహిళా డిగ్రీ కాలేజ్ ప్రాంగణాల్లో 72వ సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. శ్రీకాళహస్తిలో క్రీడారంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అలాగే పోటీల్లో ప్రథమ బహుమతి సాధించే విజేతలకు తన సొంత నిధుల నుంచి రూ.1 లక్ష నగదు బహుమతి అందజేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు, కూటమి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు






## పూడికిపోయిన
## చెత్తను తొలగించండి

మాడుగుల సెప్టెంబర్ 25 జయ జయహే

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా కాలువల లోనూ, రోడ్ల పైన పూడిక పోయిన చెత్తను ప్లాస్టిక్ సామాగ్రిని తొలగించాలని ఎండిఓ కే అప్పారావు పంచాయతీ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఇందువల్ల దోమలు చేరడం దుర్గంధం వేద జల్లడం వంటి సమస్యలు ఉత్పన్నం కావని, దోమలు నివారించవచ్చని సూచించారు. ఈ మేరకు శుక్రవారం మాడుగుల పంచాయతీలో జరుగుతున్న పనులను పరిశీలించి కాలువల్లో పూడుకుపోయిన ప్లాస్టిక్కు దగ్గరుండి తొలగింప చేశారు. ప్రతి పంచాయతీలో కూడా ఇలాంటి పనులు చేపట్టాలని అలాగే లోతట్టు ప్రాంతాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో పంచాయతీ సచివాలయ సిబ్బంది అప్రమత్తమవ్వాలన్నారు.



## శ్రీకాళహస్తి కో ఆపరేటివ్
## టౌన్ బ్యాంక్ మహాసభ

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25, జయ జయహే

శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 105వ వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నూతనంగా నియమితులైన టౌన్ బ్యాంక్ చైర్మన్, పాలకవర్గం ఆధ్వర్యంలో బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన తక్కువ వ్యవధిలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజానుకూల నిర్ణయాలు అమలు చేయడం అభినందనీయమన్నారు.సహకార రంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, టౌన్ బ్యాంక్ భవిష్యత్ అభివృద్ధి, విస్తరణకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బ్యాంకును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న పాలకమండలి సభ్యులు, సిబ్బంది, ఖాతాదారులు, వాటాదారులకు ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.సమావేశంలో బ్యాంక్ 105వ వార్షిక నివేదిక, ఆడిట్ నివేదికలను ఆమోదించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల పంపకం, 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, డివిడెండ్ పంపిణీతో పాటు బ్యాంక్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు.సభకు అవసరమైన కోరం సమకూరడంతో సమావేశం విజయవంతంగా నిర్వహించామని బ్యాంక్ చైర్మన్ ఎస్. ఖాదర్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో ధనంజయులు, చైర్మన్ ఎస్. ఖాదర్‌బాషా, వైస్ చైర్మన్ ఎన్. గోవర్ధన్, డైరెక్టర్లు మురళి, దొరబాబు, బాబు ఆర్ముగం, రాంబాబు, అనిల్ కుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న
## సింగపూర్ సీనియర్ మినిస్టర్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25, జయ జయహే



శ్రీకాళహస్తి సింగపూర్ సీనియర్ మినిస్టర్ కె. షణ్ముగం శుక్రవారం శ్రీకాళహస్తికి విచ్చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఎంజీఎం హాస్పిటల్స్ హెలిప్యాడ్‌కు చేరుకున్న ఆయనకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఐశ్వర్య లక్ష్మి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా 2014, 2015లో శ్రీకాళహస్తికి వచ్చిన నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన ఛాయాచిత్రాన్ని మల్లికార్జున నాయుడు ఆయనకు అందజేశారు. అలాగే ఎంజీఎం హోటల్‌లో పండించిన రుద్రాక్షలతో తయారు చేసిన మాలను బహూకరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న సీనియర్ మినిస్టర్ ఎంజీఎం హాస్పిటల్‌ను సందర్శించి వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద ఎంజీఎం గ్రూప్ ప్రతినిధులు ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, గ్రూప్ డైరెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఐశ్వర్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com